# జిఎంఆర్ విఎఫ్ ఆధ్వర్యంలో
# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



**యు.కొత్తపల్లి, ఆగష్టు 13 (మువ్వలు న్యూస్) :** జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు డీ వార్మింగ్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. కొత్తపల్లి మండలం కొత్తమూలపేట మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అరుణ కుమార్ మాట్లాడుతూ 1-19 సంవత్సరముల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా డీ వార్మింగ్ మాత్రలను ఇవ్వాలని దీని వలన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తీసుకున్న పోషకాహారం పూర్తిగా లభించి రక్తహీనత తగ్గుతుందని పాఠశాలల్లో ఏకాగ్రత పెరుగుతుందని ఆయన అన్నారు. పి ఎఫ్ సీనియర్ ప్రోగ్రామ్ లీడర్ డి.సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడీ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం డీ వార్మింగ్ మాత్రలను పంపిణీ చేస్తామని ఈమాత్రల వలన ఎటువంటి సైడ్ ఎఫెకట్స్ ఉండవని కనుక ఎటువంటి అపోహలు లేకుండా మాత్రలను విద్యార్థులందరూ వినియోగించేటట్లు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్స్ పాల్గొన్నారు.